Mana Telangana Dt 17/04/23

# గార్డెన్ ఫెస్టివల్‌లో హెచ్ఎంఆర్ఎల్‌కు భారీగా అవార్డులు

## హర్షం వ్యక్తం చేసిన మేనేజింగ్ డైరెక్టర్ ఎన్‌విఎస్ రెడ్డి

**మన తెలంగాణ/హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన 7వ తెలంగాణ గార్డెన్ ఫెస్టివల్ 2023కు సంబంధించి వివిధ విభాగాల్లో పచ్చదనాన్ని పెంపొందించేందుకు హెచ్ఎంఆర్ఎల్‌కు ఎనిమిది బహుమతులు, మూడు రోలింగ్ ట్రోఫీలను గెలుచుకుందని మేనేజింగ్ డైరెక్టర్ ఎన్‌విఎస్ రెడ్డి తెలిపారు. మెట్రో కారిడార్‌ల వెంట పచ్చదనాన్ని పెంపొందించినందుకు హెచ్ఎంఆర్ఎల్‌కు రోలింగ్ రన్నరప్ ట్రోఫీ లభించిందని ఆయన పేర్కొన్నారు. గార్డెన్ ఫెస్టివల్ భాగంగా హెచ్ఎంఆర్ఎల్ భవన్, రసూల్‌పురాలో అందమైన ప్రకృతి దృశ్యాన్ని అభివృద్ధి చేసినందుకు రోలింగ్ ట్రోఫీని, మియాపూర్ మెట్రో రైల్ స్టేషన్‌లో పచ్చదనం అభివృద్ధి కోసం మరో రోలింగ్ ట్రోఫీని అందుకుందని ఆయన పేర్కొన్నారు. ఈ మూడు రోలింగ్ షీల్డ్‌తో పాటు ఆరు ప్రథమ బహుమతులు, రెండు ద్వితీయ బహుమతులు హెచ్ఎంఆర్ఎల్ గెలుచుకుందని ఆయన తెలిపారు. హెచ్ఎంఆర్ఎల్ పరిమిత ప్రాంతాలను కలిగి ఉన్నప్పటికీ, థీమ్ ఆధారిత గార్డెన్‌లను అభివృద్ధి చేసి అనేక అవార్డులను గెలుచుకున్నట్లు ఎండి చెప్పారు. హెచ్ఎంఆర్ఎల్ ఐదేళ్లుగా టిఎస్ గార్డెన్ ఫెస్టివల్‌లో పాల్గొంటూ పెద్దఎత్తున అవార్డులు అందుకుంటోందన్నారు. అవెన్యూ ప్లాంటేషన్‌తో పాటు, మెట్రో వయాడక్ట్‌ల కింద పచ్చదనం అభివృద్ధికి హెచ్ఎంఆర్ఎల్ అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, తద్వారా నగరంలో కాలుష్య నియంత్రణకు దోహదపడుతుందని ఆయన తెలిపారు.



### హెచ్ఎంఆర్ఎల్ అందుకున్న బహుమతుల వివరాలు ఇలా...

1.మొదటి బహుమతి మెట్రో రైల్ భవన్, రసూల్‌పురాలో ల్యాండ్‌స్కేప్ డెవలప్‌మెంట్.
2.మొదటి బహుమతి మియాపూర్ మెట్రో రైలు స్టేషన్‌లో ల్యాండ్‌స్కేప్ డెవలప్‌మెంట్.
3.మొదటి బహుమతి నాగోల్ మెట్రో స్టేషన్‌లో పచ్చదనం అభివృద్ధికి సంబంధించి.
4.మొదటి బహుమతి జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్, హైటెక్‌సిటీ మెట్రో స్టేషన్‌ల మధ్య పచ్చదనం.
5.మొదటి బహుమతి మియాపూర్ మెట్రోస్టేషన్ సమీపంలోని హెచ్ఎంఆర్ఎల్ శిక్షణా కేంద్రం మధ్య పచ్చదనంతో అభివృద్ధి.
6.మొదటి బహుమతి మియాపూర్ మెట్రో రైలు స్టేషన్ సమీపంలోని హెచ్ఎంఆర్ఎల్ ట్రైనింగ్ సెంటర్ టెర్రస్‌పై రూఫ్ గార్డెన్ ఏర్పాటు.
7.రెండో బహుమతి సెంట్రల్ మీడియన్ అభివృద్ధి, నాగోల్ (1వ పిల్లర్ నుంచి ఎన్‌జిఆర్ఐ మెట్రో స్టేషన్ వరకు)
8 రెండో బహుమతి పరేడ్ (గ్రౌండ్స్, జింఖానా మైదానం మధ్య పచ్చదనం.

## శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు పురస్కారం



శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి ల్యాండ్ స్కేప్ నిర్వహణలో రెండు ప్రతిష్టాత్మక అవార్డులు లభించాయి. ఇటీవల ముగిసిన 7వ గార్డెన్ ఫెస్టివల్ 2022లో తెలంగాణ ప్రభుత్వ ఉ ద్యానవన శాఖ నిర్వహించిన ల్యాండ్‌స్కేప్, ట్రాఫిక్ ఐలాండ్ మెయింటెనెన్స్‌లో శంషాబాద్ విమానాశ్రయం రెండు విభాగాల్లో మొదటి స్థానంలో నిలిచింది. హైదరాబాద్‌లోని నాంపల్లిలోని పబ్లిక్ గార్డెన్స్‌లో శనివారం ఇతర భాగస్వాములు, ప్రభుత్వ అధికారుల సమక్షంలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో విమానాశ్రయ సీనియర్ అధికారులు, తెలంగాణ వ్యవసాయ, ఉద్యానవన శాఖ మంత్రి ఎస్.నిరంజన్‌రెడ్డి నుండి ఈ అవార్డులు అందుకున్నారు. జిహెచ్ఐఎఎల్ కింద 2 విభాగాలలో మొదటి బహుమతిని అందుకుంది.

